క్లుప్తంగా

రామచందర్ వర్ధంతి



ములుగు రూరల్: ఆదివాసీ నాయకపోడు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముద్ది రామచందర్ వర్ధంతిని సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం గట్టమ్మ ఆలయ ప్రాంగణంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్త సదయ్య, ఆకుల రాజు, పూర్ణచందర్, కృష్ణ, లక్ష్మణ్, శంకర్, వినోద్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిలో కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న గుమ్మడవల్లి రఘు జన్మదినం సందర్భంగా వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు బుధవారం పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీజీ వైద్యులు శ్రవణ్, హెడ్ నర్సులు వాణి, నాగదేవి, నర్సులు స్వరూప, సావిత్రి, జ్యోస్నా, ఇంద్రావతి, కృష్ణవేణి, సౌజన్య సిబ్బంది భాస్కర్, నర్సింగరావు, విజయ్, గంగాధర్, సునీల్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్‌వే లైన్‌కు శంకుస్థాపన

వాజేడు: మండల పరిధిలోని పెద్ద గొళ్లగూడెం నుంచి చెరుకూరు గ్రామం వరకు నిర్మించ తలపెట్టిన ఫోర్‌వే లైన్‌కు బుధవారం పెద్ద గొళ్లగూడెం సర్పంచ్ జెజ్జరి మేనక శంకుస్థాపన చేశారు. రూ.10.08 కోట్ల వ్యయంతో ఫోర్ వేను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫోర్ వే లైన్ పనులు జరిగే సమయంలో భగీరథ తాగునీటి పైప్‌లైన్, విద్యుత్ స్తంభాలు మార్చే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలన్నారు.

సీపీఎం నుంచి సస్పెన్షన్



ములుగు రూరల్: పార్టీ క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరించిన పులుగుజ్జు వెంకన్నను సీపీఎం పార్టీ మండల కమిటీకి ఎలాంటి సంబంధం లేదని మండల కమిటీ ప్రధాన కార్యదర్శి తీగల ఆదిరెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం పస్రాలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి నుంచి మండల కమిటీ, సీపీఎం పార్టీకి ఎలాంటి సంబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల పోశాలు, పాదిళ్ల చిట్టిబాబు, గొంది రాజేష్, అంబాల మురళి, ఐలయ్య, రామస్వామి, సదానందం, సూర్యనారాయణ, చంద్రరెడ్డి, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మొదటి స్థానంలో నిలవడం అభినందనీయం

ములుగు: ఇంటర్ ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో 5జీ సేవలను సీతక్క బుధవారం ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదంలో ఐటీడీఏ కార్మికుడి మృతి

మరొకరికి తీవ్ర గాయాలు



అలిమొద్దీన్ మృతదేహం



చికిత్స పొందుతున్న శ్రీనివాస్

ఏటూరునాగారం: గోవిందరావుపేట మండలం పస్రా, ఏటూరునాగారం మధ్యలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐటీడీఏ కార్యాలయంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న ఎండీ. అలీమొద్దీన్ (55) మృతి చెందగా మరో వ్యక్తి డైలీవేజ్ వర్కర్ తాళ్లపెల్లి శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మహేందర్ జీప్ డ్రైవర్ శ్రీనివాస్, ఎలక్ట్రీషియన్ అలీమొద్దీన్ కలిసి వరంగల్‌కు ఐటీడీఏ కార్యాలయం ఆర్‌ఓఎఫ్ఆర్ ఫైల్స్ కోసం హనుమకొండలోని క్యాంప్ కార్యాలయానికి వెళ్లి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. శ్రీనివాస్ పరిస్థితి కూడా విషమంగా ఉందని ఐటీడీఏ కార్యాలయ వర్గాలు తెలిపాయి. జీపు నుజ్జునుజ్జు కావడంతో ప్రమాదం ఎలా జరిగిందనే విషయం తెలియాల్సి ఉంది.

జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

భూపాలపల్లి అర్బన్: ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే డీవైఎఫ్ఐ జాతీయ కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వినయ్‌కుమార్, ఆత్కూరి శ్రీకాంత్‌లు పిలుపునిచ్చారు.

'పది'లో విద్యార్థుల ప్రతిభ



హరీశ్, 10 జీపీఏ



కె. జక్షిత 9.7 జీపీఏ



ధరణి, 9.7 జీపీఏ



యోగి, 9.5 జీపీఏ



సంకీర్తన,9.0 జీపీఏ



హర్షిణి 9.0 జీపీఏ



శైలజ, 9.5 జీపీఏ

ములుగు రూరల్: పదో తరగతి వార్షిక ఫలితాల్లో మండలంలోని బండారుపల్లి మోడల్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 93 మంది విద్యార్థులకు 93 మంది పాసై వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎన్.శోభారాణి తెలిపారు. మామిడిశెట్టి రమ్య 10 జీపీఏ సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్ఎస్ తాడ్వాయిలో..

ఎస్ఎస్ తాడ్వాయి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని ఊరట్టం ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబర్చారు. మండలంలోని 256 మంది విద్యార్థులకు గాను 250 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. ఊరట్టం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థిని కూనురు జక్షిత 9.7 జీపీఏ సాధించి మండల స్థాయిలో ప్రతిభ చాటారు. ఈ పాఠశాలలో 25 మంది విద్యార్థులకు గాను 25 మంది ఉత్తీర్ణులై 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని జక్షిత, విద్యార్థులను పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం ఈసం రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): మండలంలో పదో తరగతి ఫలితాల్లో 73శాతం ఉత్తీర్ణత సాధించారు. వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 119 కి 93, లక్ష్మీనగరం బాలుర ఆశ్రమ పాఠశాలలో 33కి 21, ఆలుబాక జిల్లా పరిషత్ పాఠశాలలో 34కి 26, చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో 20కు 19 కస్తూర్బా గాంధీలో 32కు 28 మంది, చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల రెండులో 19కి 10 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా మండల టాపర్స్ గా వెంకటాపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన డెక్కా ధరణి 9.7, యోగి 9.5, చిరుపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన శ్యాయల శ్రీవణ్య 9.0 మండల టాపర్స్‌గా నిలిచారు. కాగా భారతి విద్యానికేతన్ పాఠశాలకు చెందిన కూరాకుల అఖిల 10 జీపీఏ సాధించింది.

వెంకటాపురం (ఎం) మోడల్ స్కూల్‌లో..

వెంకటాపురం (ఎం): మండలంలోని జవహర్ నగర్ మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థి ఓదెల హరీశ్ 10/10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. మండల వ్యాప్తంగా 207 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 167 మంది ఉత్తీర్ణత సాధించారు. 10/10 సాధించిన హరీశ్‌కు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



లవనీత్‌ను అభినందిస్తున్న జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి

ఏటూరునాగారంలో 93.9 శాతం ఉత్తీర్ణత

ఏటూరునాగారం: ఏటూరునాగారం మండలం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి పరీక్షల్లో 93.9శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సురేందర్ తెలిపారు. మండలంలో 374 విద్యార్థులు పరీక్షలు రాయగా 351 మంది ఉత్తీర్ణత పొందారు. బెడిక లవనీత్ కుమార్ 10 జీపీఏ సాధించి మండల టాపర్‌గా నిలిచారు. రామన్నగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో అల్లి హరిణి 9.8 జీపీఏ ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. కాగా మండల టాపర్ లవనీత్‌కుమార్‌ను జెడ్పీ సీఈఓ ప్రసూనరాణి, ఎంపీపీ విజయ తదితరులు అభినందించారు.

వాజేడులో..

వాజేడు: పదో తరగతి పరీక్షల్లో వాజేడు మండలం 90.20 శాతం ఉత్తీర్ణతను సాధించింది. ఇందులో పేరూరుకు చెందిన బొల్లె సీహారిక, ధర్మవరంకు చెందిన బోగ హర్షిణి, ఏడ్జర్లపల్లికి చెందిన కంపెల్లి సంకీర్తన 9.0 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు.

కన్నాయిగూడెంలో..

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ పాఠశాలల్లో 54 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 49 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో శైలజ 9.5 జీపీఏ తో మండల టాపర్‌గా నిలిచింది.

మౌలిక వసతులు కల్పించాలి



మల్లంపల్లి పాఠశాలను పరిశీలిస్తున్న శ్రీధర్‌రెడ్డి

ములుగు: ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు మన ఊరు–మన బడి పథకంలో భాగంగా ములుగు మండలం మల్లంపల్లి, జాకారం, వెంకటాపురం(ఎం) మండలంలోని జవహర్‌నగర్, గోవిందరావుపేట, ఎస్ఎస్ తాడ్వాయి ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ కృష్ణా ఆదిత్యతో కలిసి బుధవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యే నాటికి పనులు వందశాతం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఈఈ నరేందర్‌రెడ్డి, ఐటీడీఏ ఈఈ హేమలత , జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క

వెంకటాపురం (ఎం): మండలం కేంద్రంలోని రామాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. బుధవారం ఉదయం 8 గంటల నుంచి నిత్యారాధన, చతుస్థానార్చన, నిత్యాహవనము, మహాపూర్ణాహుతి పూజలను ఆలయ అర్చకుడు ముడుంబా రఘునాథచార్యులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు వైభవంగా సీతారాముల కల్యాణాన్ని ఆలయ చైర్మన్ నరేడ్ల భాస్కర్, సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లు, జంగిలి శ్రీలత రవి ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వెయ్యి మందికి మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు పల్నాటి రమేష్, మిల్కూరి ఐలయ్య, చింతిరెడ్డి రమణారెడ్డి, బూర సమ్మయ్య, రామిడి లక్ష్మారెడ్డి, అంచూరి సతీష్, ల్యాగల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. బుధవారం జరిగిన పూజ కార్యక్రమాలకు ఎమ్మెల్యే సీతక్క హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మిల్కూరి ఐలయ్య, జంగిలి రవి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న పీఓ అంకిత్



ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ఏటూరునాగారం: ఎస్ఎస్ తాడ్వాయి మండలం తహసీల్దార్ సిఫార్సు మేరకు నలుగురు గిరిజనులకు టీఆర్ఎఫ్ కింద రూ.లక్ష రూపాయల చెక్కును అందజేసినట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ బుధవారం తెలిపారు. తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో గిరిజన రైతులు చాపల కాంతరావు, చాపల సుధాకర్, పుల్సం నారాయణ, పూనెం రామయ్యలకు చెందిన పశువులపై గత నెల 25న పిడుగు పడి మృతి చెందాయి. ఈ గిరిజన సహాయ నిధి కింద ఒక్కొక్కరికి రూ. 25వేల చెక్కును అందజేసినట్లు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని లింగాల గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు పది పశువులు మృతి చెందగా బాధిత యజమానులకు రామకృష్ణ సేవా ట్రస్ట్ బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం పశు బాధితులు చాపల సుధాకర్, కాంతారావు, నారాయణ, రామయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జోగు వెంకటయ్య కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, మేడారం డైరెక్టర్ వీరస్వామి, ట్రస్టు సభ్యులు బాడిశ నవీన్, ఆది, మునిగెల మహేష్, ప్రవీణ్, వేణువర్ధన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులతో స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటరమణాచారి

ఏటూరునాగారం: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకటరమణాచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో జరుగుతున్న సమ్మర్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు మండలలోని రామన్నగూడెం, ఏటూరునాగారం, ఆకులవారిఘణపురంలో హ్యాండ్‌బాల్, అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు శిక్షణ కోచ్ లుగా పర్వతాల కుమారస్వామి, ఎస్ రవీందర్, ఎండి కరిష్మా ఎంపిక చేశామన్నారు. అనంతరం క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు పర్వతాల కుమారస్వామి, ఎండీ. కరిష్మా, ఎస్. రవీందర్ , జి. భరత్, వి. చందర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



మహాముత్తారం: గిరిజనులు నాబార్డు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ నాబార్డు రీజినల్ జనరల్ మేనేజర్ ఉషా అన్నారు. బుధవారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో సమగ్ర గిరిజన అభివృద్ధి (మాతోట) పథకాన్ని నాబార్డు ఆర్థిక సహకారంతో షార్పు సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవనోపాధి కింద కిరాణ షాపు ప్రారంభించి, మేకలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పథకాలను విజయవంతం చేసేందుకు రైతుల సహకారం అందించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయభాస్కర్ మాట్లాడుతూ రైతులు పండ్ల తోటలతోపాటు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ఎల్ చంద్రశేఖర్, డీడీఎం రవి, చైతన్య, ఎల్‌డీఎం తిరుపతి, జెడ్పీటీసీ లింగమల్ల శారద, మండల వ్యవసాయ అధికారి సతీష్, ఏఈఓ ఆస్మా, డీహెచ్ఓ రమేష్, తహసీల్దార్ శ్రీనివాస్, షార్పు సీఈఓ కూరెల్ల నర్సింహాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం



నీట మునిగిన పంటను చూపుతున్న రైతు

చిట్యాల: మండలంలో మంగళవారం రాత్రి కురిసిన గాలివాన బీభత్సం సృష్టించింది. మండలంలోని వరికోల్‌పల్లి, నైన్ పాక గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోయి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నాపాక ఆలయం ప్రాంగణంలో నిర్మించిన మండపం రేకులు ధ్వంసం అయ్యాయని గ్రామస్తులు తెలిపారు.

మల్హర్: మంగళవారం రాత్రి కురిసిన వర్షంతో అన్నదాతలు ఆగమాగమయ్యారు. మండలంలోని పెద్ద తూండ్ల, కొయ్యూరయ మల్లారం, ఎడ్లపల్లి, రుద్రారం, వల్లెకుంట, అన్సాన్‌పల్లి, నాచారం తదితర గ్రామాల్లో కురిసిన భారీ వర్షంతో చేతికొచ్చిన పంటలు నేలవాలి, వరదల్లో నీట మునిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. అలాగే మండలంలోని పలు ఇళ్లు ధ్వంసమయ్యాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు'



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

ములుగు రూరల్: పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పార్టీలో పని చేస్తున్నా.. కొంత మంది ఉద్దేశ్యపూర్వకంగా నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మల్లంపల్లి సర్పంచ్ చందా కుమారస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పంచాయతీలకు అప్పగించిన పనులను తూచా తప్పకుండా పాటిస్తూ మల్లంపల్లి గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయి అవార్డు సాధించిందన్నారు. గ్రామంలో కొందరు గిట్టని వ్యక్తులు నాపై జెడ్పీ చైర్మన్ జగదీశ్‌కు తప్పుడు సమాచారం అందించి పార్టీ నుంచి తొలగించాలని ఒత్తిడి చేశారన్నారు. ఎర్రమట్టి క్వారీలు, ఇసుక అమ్మకాలు చేపట్టి వారి నుంచి డబ్బులు వసూల్ చేశారని ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, మనోహర్‌స్వామి, ఐలయ్య, కొమ్మాలు, మొగిలి, అంబేడ్కర్, సాంబయ్య, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు



మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వరరావు

ఎస్ఎస్ తాడ్వాయి: మావోయిస్టులకు సహకరించొద్దని తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు గుత్తికోయలకు సూచించారు. బుధవారం లవ్వాల స్టేజి జలగలంచ గూడెంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గుత్తికోయలతో మాట్లాడుతూ అసాంఘిక శక్తులకు సహకరించవద్దని సూచించారు. మావోయిస్టులకు సహాయ, సహకారాలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గూడెంలో ఎమైన సమస్యలు తలెత్తితే ప్రభుత్వ అధికారులను, పోలీసులను ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే వారి సమాచారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్య తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి



వెంకటాపురం(కె)లో..

ములుగు: అకారణంగా తమపై దాడిచేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాదం ప్రవీణ్, కోగిల మహేశ్, కుడుముల లక్ష్మీనారాయణ, బైకాని సాగర్‌లు ఇష్టం వచ్చినట్లుగా దాడి చేశారని చంద్రుపట్లకు చెందిన కార్యదర్శి వాసం జనార్దన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారు నుంచి బయటికి లాగి ప్రభుత్వ సొమ్ము తింటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తారా అంటూ భయభ్రాంతులకు గురి చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా అధికార పార్టీ నాయకులకు పంచాయతీ కార్యదర్శులకు మధ్య జరిగిన వైరం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

దాడికి పాల్పడటం హేయమైన చర్య

ములుగు రూరల్: జూనియర్ పంచాయతీ కార్యదర్శిపై బీఆర్ఎస్ నాయకులు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 13 రోజులుగా శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే బీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ నాయకుల ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ బలరాం, శ్రీమంతుల రవీంద్రాచారి, మండల అధ్యక్షుడు ఇమ్మడిరాకేష్‌యాదవ్, జవహర్‌లాల్, కొత్త సురేందర్, ప్రమోద్‌రెడ్డి, సిద్ధార్థ్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం (కె)లో..

వెంకటాపురం(కె): ఆదివాసీ కార్యదర్శులపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ములుగులో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె ముగించుకొని ఇంటికి వస్తున్న ఆదివాసీ పంచాయతీ కార్యదర్శులపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బతులకు మారటం లేదన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంకా హేమ సుందర్, శేఖర్, ఈశ్వరావు తదితరులు ఉన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి



నాటిన మొక్కను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈఓ

కాటారం: నేషనల్ హై వే ప్లాంటేషన్‌లో భాగంగా రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను సంరక్షించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ రఘువరన్ అన్నారు. కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బస్వాపూర్ నుంచి కాటారం వరకు హైవే ఇరువైపుల నాటిన మొక్కలను బుధవారం పరిశీలించారు. మొక్కల ఎదుగుదల, నిర్వాహణపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. హై వే ఇరు పక్కల నాటిన మొక్కలకు ట్రీ గార్డులు సరి చేయడంతో పాటు నీరు నిలచేలా పాదులు ఏర్పాటు, కలుపు మొక్కల తొలిగింపు చర్యలు చేపట్టాలన్నారు. డిప్యూటీ సీఈఓ వెంట ఎంపీడీఓ శంకర్‌నాయక్, ఏపీఓ వెంకన్న, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు విద్యానాథ్, రవిశంకర్, టీఏలు రవళి, మనోజ్ ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



కన్నాయిగూడెం: దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సర్పంచ్ సిద్ద బోయన సాగర్ అన్నారు. మండలంలోని ఏటూరు వద్ద జీసీసీ ఆధ్వర్యంలో బుధవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాగర్ మాట్లాడుతూ... రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో రైతుకు లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కల్యాణి, కాంగ్రెస్ నాయకుడు అరుణ్ కుమార్, పుట్ట మల్లయ్య, నాగబాబు, రాజయ్య పాల్గొన్నారు.